క్లుప్తంగా

నాగ్‌పూర్‌కు వెళ్లి పింఛన్ అందజేత



సుజాతమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఫయాజ్ బాషా

ఆదోని అర్బన్ : కాశీ యాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో మార్గమధ్యలో అనారోగ్యానికి గురై నాగ్‌పూర్‌లో చికిత్స పొందుతున్న సుజాతమ్మకు గురువారం 1వ వార్డు వలంటీర్ ఫయాజ్ బాషా వృద్ధాప్య పింఛన్‌ను అక్కడికి వెళ్లి అందజేశారు. నాగ్‌పూర్‌లో సుజాతమ్మ చికిత్స పొందుతుందని తెలుసుకుని వలంటీర్ అక్కడికే వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశారు. దీంతో వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

20లోపు దరఖాస్తు చేసుకోండి

కౌతాళం: ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కోసం స్థానిక కస్తూర్బా పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారిణి మైరున్నీసా కోరారు. 2023–24విద్యా సంవత్సరానికి గాను ఎంపీసీ గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఆసక్తి కలిగిన బాలికలు ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

బాధితులకు పరామర్శ

మంత్రాలయం రూరల్: రచ్చుమర్రి గ్రామంలో గత నెల 30న భూ తగాదాలో గాయపడి కర్నూల్ సర్వజనాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈడిగ చిన్న ఈరప్ప, నరసింహులను వైఎస్సార్‌సీపీ నేత వై.ప్రదీప్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15 వేలు అందజేశారు.అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మండల ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, నాయకులు రోగప్ప, రవిరెడ్డి, రాము, హనుమంతు, నరసింహులు,మల్లికార్జున, ఉరుకుంద ఉన్నారు.

రచ్చుమర్రిలో ఉచిత వైద్య శిబిరం

మంత్రాలయం రూరల్: మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహకారంతో కర్నూల్‌లోని అమిలియా హాస్పిటల్ డాక్టర్ వీరన్న ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి త్వరలోనే బస్సు ఏర్పాటు చేసి కర్నూల్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేయిస్తామని డాక్టర్ తెలిపారు.దాదాపు 40 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సర్పంచ్ మేకల సుజాత, నాయకులు నారయణ ఉన్నారు.

ముతవల్లిగా సయ్యద్ మహబూబ్ బాషా



ఆదోని రూరల్ : పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ రోడ్డులోని సయ్యద్ సాతుబీ దర్గాకు ముతవల్లిగా సయ్యద్ మహబూబ్‌బాషా హుసేనిని నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. సయ్యద్ మహబూబ్ బాషా మాట్లాడుతూ దర్గా భూముల్లో ఎవరూ లావాదేవీలు జరపకుండా వక్ఫ్ బోర్డు ఆదేశాలు జారీ చేసిందని, దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

చలివేంద్రం ఏర్పాటు

కౌతాళం: ఉరుకుంద ఈరన్నస్వామి క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శుక్రవారం దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్ ప్రారంభించారు. నాగరాజ్‌గౌడ్, దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు మాట్లాడుతూ వేసవిలో తాగునీటి కోసం భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధాన అర్చకుడు ఈరప్పస్వామి, ముఖ్య అర్చకుడు నాగరాజ్‌స్వామి, అలయ పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : మండలంలోని విరుపాపురం గ్రామంలో శుక్రవారం ఆలిండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్,జయశాలి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో జేబీఆర్‌సీ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. సర్పంచ్ ప్రహ్లాదయాదవ్, సంఘం పెద్దలు ప్రారంభించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఆనంద్, ఎంపీటీసీ శివకుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

సన్మానం

ఆదోని అర్బన్: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కునిగిరి బద్రినారాయణప్ప, జనార్దన్ ఆచార్యులను ఘనంగా సన్మానించారు. ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ప్రకాష్‌జైన్, జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్ మాట్లాడుతూ పార్టీని మరింత పటిష్టం చేయాలని కోరారు. మహాదేవ, మలేకర్ శ్రీనివాస్, శ్రీనివాస ఆచారి, నాగార్జున, ఉరుకుందగౌడ్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత గోరంట్ల

వెల్దుర్తి: రామళ్లకోటలో వనం శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీలో కోడుమూరు మండలం గోరంట్ల జట్టు విన్నర్‌గా నిలిచి రూ.30 వేల నగదు బహుమతి గెలుచుకుంది. రన్నర్‌గా నిలిచిన రామళ్లకోట శివ జట్టు రూ.20 వేలు దక్కించుకున్నట్లు నిర్వాహకులు మధు, రమణ, పార్థుడు, శ్రీనివాసులు, మనోహర్, ఇదుర్‌బాషా తెలిపారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

- ఆరేకల్‌లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి





పథకాలు అందాయా లేదా అని గ్రామస్తుడిని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే సాయి,మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమ పోస్టర్లు చూపుతున్న ఎమ్మెల్యే సాయి, ఎమ్మెల్సీ మధుసూదన్

ఆదోని రూరల్: ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ కృషి చేస్తుందని, ఎవరైనా అర్హులై ఉండి పథకాలు అందకపోతే తక్షణమే వారికి పథకం అందేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆరేకల్ గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని గృహసారథులు, కన్వీనర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజా మద్దతు పుస్తకంలో వివరాలను సేకరించి ప్రభుత్వం పట్ల ప్రజలకున్న అభిప్రాయాన్ని సేకరించారు. కొందరికి పథకాలు అందలేదని గుర్తించి, వెంటనే అధికారులతో మాట్లాడి, అర్హత ఉంటే వర్తింపజేయాలని సూచించారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్యగల తేడాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, పార్టీ పట్టణాధ్యక్షుడు దేవా, మండలాధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి,సర్పంచ్ లోహితప్రియ, నాయకులు ఎర్రిస్వామి, రాముడు, నాగరాజు, మాజీ డీలర్ ప్రకాష్, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవాలి..

గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'జగనన్న నీవే మా నమ్మకం– మా భవిష్యత్' అనే కార్యక్రమంపై గృహ సారథులకు, కన్వీనర్లు సూచనలిచ్చారు. ప్రజలతో మమేకమై గత ప్రభుత్వాల కంటే జగనన్న సాగిస్తున్న మెరుగైన పాలనను పోల్చి వివరించాలని చెప్పారు. పథకాలు అందని వారిని గుర్తించి అందేలా చూడాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూదన్, స్టేట్ డైరెక్టర్లు రేణుక, మంజుల, మహ్మద్ బాషా, కౌన్సిలర్లు సురేష్, ఇంతియాజ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ నియాజ్ అహ్మద్ ఉన్నారు.



పెద్దకడబూరులో మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్‌ను అతికిస్తున్న వై.ప్రదీప్‌రెడ్డి

మంచి జరిగి ఉంటేనే ఆదరించండి

పెద్దకడబూరు : ఈ ప్రభుత్వంలో మీకు, మీ కుటుంబానికి ఏమైనా మంచి జరిగింటే, సంక్షేమ ఫలాలు అంది ఉంటేనే వైఎస్సార్‌సీపీని ఆదరించండి అంటూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి తెలిపారు.మండలకేంద్రంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో ఆయనతో పాటు గృహసారథులు , సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ఇంటి యజమానులతో మాట్లాడి వివరాలు సేకరించారు.అనంతరం కుటుంబసభ్యుల అనుమతితో వారి ఇంటి గోడలకు మా నమ్మకం నువ్వే జగన్ అన్న స్టిక్కర్‌ను



పెద్దకడబూరులో మహిళ నుంచి సమాధానాలు రాబడుతున్న వై.ప్రదీప్‌రెడ్డి

అతికించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే చెందుతుందన్నారు. పథకాల అమలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్ విజయేంద్రరెడ్డి, కోసిగి మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ముక్కరన్న గజేంద్రరెడ్డి, శివన్న పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్

ఆదోని టౌన్ : 'జగనన్నే మన భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్నా' అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకొని, గతంలో ప్రభుత్వాల పాలన, పథకాల అమలును నేటితో పోల్చి వివరించారు. అలాగే.. పథకాలు అందని వారి వివరాలు సేకరించారు. 18, 19, 4, 16వ వార్డుల్లోని ఇందిరా నగర్, అంబేడ్కర్‌నగర్, తిక్కస్వామిదర్గా, పరిశముల్లా, ఖానిముల్లా తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు పర్యటించారు. కౌన్సిలర్లు తాయన్న, లక్ష్మి, జిలేకాబీ, ఉస్మాన్, రంజాన్, అయూబ్‌ఖాన్, నజీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

కోసిగి: సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించడమే కాకుండా గత ప్రభుత్వాల పాలనతో నేటి పాలనలను పోల్చి వివరించాల్సిన బాధ్యత గృహసారథులు, కన్వీనర్లదేనని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ పి. మురళీ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్లబండ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో 101 టెంకాయ కొట్టి పూజలు చేశారు అలాగే స్థానిక సచివాలయం–1లో కన్వీనర్ల మంగమ్మ, సచివాలయంలో ఎంపీపీ ఈరన్న, సచివాలయం–3లో నాగరాజు, వివిధ గ్రామాల్లో సచివాలయాల కన్వీనర్లు , గృహసారథులు పర్యటించారు.

రోడ్డు సమస్యకు పరిష్కారం



కొత్తపేట కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన దృశ్యం

కోసిగి: స్థానిక 4వ వార్డు కొత్త పేట కాలనీ ప్రజలు పాతికేళ్లకు పైగా ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యకు పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి చొరవతో రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీ మోహన్ రెడ్డి, ఎంపీపీ ఈరన్న, నాడుగేని నరసింహులుతో కలిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కాలనీ దాదాపు 150 కుటుంబాలు ప్రజలు జీవనం సాగిస్తున్నారు. కాలనీకి వెళ్లేందుకు కేవలం 20కు పైగా మెట్లు ఎక్కి దిగి వెళ్లాల్సి వచ్చేది. వాహనాల రాకపోకలకు అవకాశం లేకపోయింది. బాలికల పాఠశాల వెంబడి రోడ్డు వేయాలని గతంలో కోరినా ఫలితం లేకపోయింది. ఇటీవల ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాలనీలో పర్యటించనప్పుడు స్థానికులు సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా రూ.12.50 లక్షలు మంజూరు చేయించారు. నాయకులు మాణిక్యరాజు, బుళ్లి నరసింహులు, కాంట్రాక్టర్ బసిరెడ్డి, కాలనీ పెద్దలు డాక్టర్ లక్ష్మన్న, నాడుగేని నాగరాజు పాల్గొన్నారు.

నేడు సాయిబన్నదాదా ఉరుసు

హొళగుంద: మండల కేంద్రంలో మత సామరస్యానికి ప్రతీకగా వెలుగొందుతున్న సాయిబన్నదాదా ఉరుసు ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు. 8న గంధం, 9న ఉరుసు, 10న జియారత్ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని వెల్లడించారు. హొళగుందలోని మంచద మనె(దేవుని ఇల్లు)గా పిలిచే పూజారుల ఇంటి నుంచి ఊరేగింపుగా వచ్చే గంధానికి ఉరుసులో ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. గంధం తీసుకొచ్చే సమయంలో భక్తులు ప్రదర్శించే కర్రసాము, బల ప్రదర్శనలు ఆకట్టుకుంటాయి.

ఉత్సాహంగా గిరక బండి పోటీలు



గిరక ఎడ్ల బండి పోటీలను ప్రారంభిస్తున్న గుమ్మనూరు శ్రీనివాసులు

ఆలూరు: మండలంలోని హత్తిబెళగళ్ గ్రామంలో సోమేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా శుక్రవారం ఎడ్ల గిరక బండి పోటీలను దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వృషభాలు మన సంస్కృతిలో భాగమని, ఎద్దు లేకపోతే వ్యవసాయం ఉండేది కాదన్నారు. గిరకబండి పోటీల్లో గెలుపొందిన వృషభాల యజమానులకు 15, 10 తులాల వెండి బహుమతులను అందజేశారు.

ఆలూరు రూరల్: హంపయ్య పున్నమి పురస్కరించుకుని శుక్రవారం ఆలూరులోని స్థానిక బెళ్లేగుండు ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలో గిరక బండి పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఆలూరు వృషభాలు గెలుపొందగా యజమాని పురుషోత్తంకు ఆలయ కమిటీ నిర్వాహకులు రూ.10,116 అందించారు. రెండో బహుమతి పొందిన రైతు కొడయ్యకు గ్రామస్తుడు మల్లికార్జున రూ.5,116, మూడవ బహుమతి పొందిన రైతు ఈరన్నకు హంపయ్య రూ.3,116 నగదు అందించారు.



ఆలయం ముందు కోలన్న నృత్యాలు చేస్తున్న చిన్నారులు

వైభవంగా లంకాదహనం

హొళగుంద: గజ్జహళ్లి గ్రామంలో పోతులింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి లంకాదహన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ఊరేగింపు జరిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో రకరకాల బాణాసంచా కాల్చారు. భక్తులు దాదాపు గంటన్నర పాటు సంభ్రమాశ్చర్యాలతో కార్యక్రమాన్ని తిలకించారు. శనివారం వసంతోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

పాపుల భారం మోసిన త్యాగధనుడు ఏసు



శిలువను మోస్తున్న పాస్టర్



కోసిగిలో రంగప్ప గట్టుకొండపై ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

ఆదోని అర్బన్: పాపుల రక్షణ కోసం వారి భారం మోసి శిలువ వేయబడ్డాడని పాస్టర్లు వివరించారు. పట్టణంలోని ఆయా చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. కేథలిక్ చర్చిలో ఫాదర్ కోలా విజయరాజు పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం శిలువను మోసి క్రీస్తు పలికిన ఏడు అంశాలను వివరించారు. పట్టణంలోని విక్టోరియా పేటలోనున్న సీఎస్ఐ చర్చిలో గుడ్‌ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నంద్యాల నుంచి వచ్చిన ఫాదర్ శ్యామూల్‌వినోద్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మంత్రాలయంరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో గుడ్‌ఫ్రైడేను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో 41 రోజులు,7 శుక్రవారాలు ఉపవాసం కొనసాగించి గుడ్ ఫ్రైడే సందర్భంగా ఫాస్టర్ రేవండ్ వేదనాయక్, సంఘ సల్మాన్,అబ్రహాం,ఇర్మియా,భాస్కర్,శాంతరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఆదోని రూరల్ : పాపుల రక్షణ కోసమే ఏసుక్రీస్తు పాపభారం మోసి శిలువ వేయబడ్డాడని పాస్టర్లు రాజేష్, కోలా విజయరాజు పేర్కొన్నారు.శుక్రవారం గుడ్‌ఫ్రైడేను మండలంలోని సాంబగల్లు, చిన్న పెండేకల్, పెద్దహరివాణం, పెద్దతుంబళం, బైచిగేరి, ఆరేకల్, మదిరె, ఆరేకల్ తదితర గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

కోసిగి: స్థానిక ఆర్‌సీఎం, సీఎస్ఐ, క్రీస్తు సంఘం చర్చిలల్లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఫాదర్‌లు రాజారత్నం, ప్రేమ్ కుమార్, జాన్సన్ ఏడు మాటలను వివరించారు. జాన్సన్ శిలువ మోసి ఊరేగింపు రంగప్ప కొండపై తీసుకెళ్లి ప్రతిష్టించి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.



ఆదోనిలోని కేథలిక్ చర్చిలో శిలువ మోస్తున్న పాస్టర్లు



ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు




శిలువను మోస్తున్న ఫాదర్ జాన్సన్

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

వెల్దుర్తి: రామళ్లకోట వనం శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, గోవర్ధనగిరి ముద్దయ్య స్వామి తిరునాలలో భాగంగా ఆయా గ్రామాలలో వివిధ విభాగాల వృషభాలకు నిర్వహించిన బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. రామళ్లకోటలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, గోవర్ధనగిరిలో కంగాటి రామ్మోహన్ రెడ్డి పోటీలను ప్రారంభించారు. రామళ్లకోట పోటీల్లో పాణ్యం మండలం కొత్తూరు బీరం సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి వృషభాలు విజేతగా నిలిచి రూ.50 వేల బహుమతిని కైవసం చేసుకున్నాయి. తర్వాతి నాలుగు స్థానాలలో రంగాపురం రామచంద్రారెడ్డి వృషభాలు, పాములపాడు తుమ్మలూరు పల్లవి వృషభాలు, వెల్దుర్తి కలుగొట్ల గొంది బజారు, ప్యాపిలి బలరాముడు వృషభాల సంయుక్త జత, రుద్రవరం ఎల్లగౌడ్ వృషభాలు నిలిచాయి. విజేతలకు ధర్మకర్తల మండలి చైర్మన్ చింతకాయల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి మాధవస్వామి, దాతలు బహుమతులందించారు. గోవర్ధనగిరిలో జరిగిన పోటీలలో గోనెగండ్ల చిన్ననేలటూరు గాజుల కుమారస్వామి వృషభాలు విజేతలుగా నిలిచి రూ.50 వేలు గెలుచుకున్నాయి. తర్వాతి నాలుగు స్థానాలలో అనంతపురం జిల్లా మెదుమీకుల పల్లె తోట తిరుపాల్ రెడ్డి వృషభాలు, పీఆర్ పల్లె శివకోటి, అనంతపురం రాకెట్ల లింగప్ప వృషభాల సంయుక్త జత, బేతంచెర్ల హుసేనాపురం రామసుబ్బారెడ్డి వృషభాలు, అనంతపురం గార్లదిన్నె రామాంజనేయులు వృషభాలు నిలిచి వరుసగా రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు గెలుచుకున్నాయి.

భానుడు భగ భగ..



- ఉష్ణతాపానికి ప్రజలు ఉక్కిరి బిక్కిరి
- బయటకు రావాలంటే వణుకు
- నిర్మానుష్యంగా జాతీయ రహదారులు
- శీతల పానీయాలకు పెరుగుతున్న గిరాకీ





నిర్మానుష్యంగా ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లే రోడ్డు , మధ్యాహ్న సమయంలో నిర్మానుష్యంగా మారిన శ్రీ మఠం వీధులు

మంత్రాలయం రూరల్: భానుడి భగ భగలు రోజు రోజుకు తీవ్రమవుతున్నాయి. దీంతో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మండుతు ఎండలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. ఒక్క పక్క వేసవి తాపం, మరో వైపు ఉక్కపోత ప్రజలను ఊపిరి ఆడకుండా చేస్తోంది. ఉదయం 9 గంటల నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రతతో పాటు వేడిమి అధికంగా ఉంటోంది. ఎండ వేడిమికి ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, అల్లాడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, ఎండను తట్టుకునేందుకు టోపీలు, గొడుగులు వినియోగిస్తున్నారు.

శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ..

ఎండల నుంచి కొంతైనా ఉపశమనం పొందాలని ప్రజలు శీతలపానియాల వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే పెరిగిన ధరలు మాత్రం సామాన్యులకు నీరసం కల్పిస్తున్నాయి. ప్రజల నుంచి డిమాండ్ ఉండటంతో శీతల పానియాలు, పండ్ల రసాల దుకాణాల వద్ద వినియోగదారుల సందడి నెలకొంది. లస్సీ, బొప్పాయి, ద్రాక్ష, పైనాపిల్, మ్యాంగో, ఆపిల్ తదితర రకాల పండ్ల రసాలు గ్లాస్ ధర రూ.30కి పైగా పలుకుతున్నాయి. కొబ్బరి బోండా రూ.45 నుంచి రూ.50 వరకు విక్రయిస్తున్నారు. ఇక చల్లదనాన్ని ఇచ్చే తాటి ముంజలు డజను రూ.70 నుంచి రూ.80 ప్రకారం అమ్ముతున్నారు. ఎండ తీవ్రత కారణంగా ఉదయం 11 గంటల తరువాత ప్రధాన రహదారులు నిర్మాణుష్యంగా మారుతున్నాయి.

చలువనిచ్చే తాటిముంజలు..

వేసవిలో మాత్రమే లభ్యమయ్యే తాటిముంజలతో వేసవితాపం నుంచి శరీరాని రక్షించుకోవచ్చు. పోషక విలువలు ఉన్న తాటి ముంజులు శరీరానికి చల్లదాన్నాని ఇవ్వడంతో పాటు ఎండల్లో శరీరం నిరశించి పోకుండా కాపాడుతుందని వైద్యులు చెబుతున్నారు. విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుండటం, రోజుకు 2 నుంచి 3 తాటిముంజులు తీసుకుంటే శరీరాన్ని చల్లబరడమే కాకుండా చెమట రూపంలో శరీర కోల్పొయిన లవణాలను భర్తీ చేస్తుంది. తక్కువ క్యాలరీలు, ఎక్కువ శక్తిని అందించడం వీటి ప్రత్యేకత. పైగా సులభంగా జీర్ణమవుతాయి, అన్ని వయస్సుల వారు తిన్నవచ్చు.నియోజకవర్గంలోని పెద్దకడబూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ప్రతి రోజు తాటిముంజులను రాఘవేంద్రసర్కిల్, కర్ణాటక అతిథి గృహం ఎదుట విక్రయిస్తారు.

ఈనెల 2వ తేదీ నుంచి నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు..

తేదీ	ఉష్ణోగ్రత (డిగ్రీలు)
2	38
3	39.5
4	41
5	42
6	40
7	39

'శ్రీ హనుమద్ వైభవం' పుస్తకావిష్కరణ

కర్నూలు కల్చరల్: ప్రముఖ రచయిత విద్వాన్ మారేడు రాముడు రచించిన 'శ్రీ హనుమద్ వైభవం' పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారం గణేష్‌నగర్‌లోని వెంకటేశ్వర, ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగింది. సాహితీవేత్తలు వైద్యం వెంకటేశ్వరాచార్యులు, జేఎస్ఆర్కే శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తులసీ దాసు రచించిన హనుమాన్ చాలీసాకు చాలా చక్కని రీతిలో తెలుగు అనువాదం చేస్తూ సరళ కంద పద్యాలలో హనుమద్ వైభవంను రచించారన్నారు. హనుమాన్ చాలీసా చదువుకునే భక్తులకు ఇది విశేషంగా ఉపయోగ పడుతుందన్నారు. తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ దండబోయిన పార్వతీ దేవీ పుస్తక సమీక్ష చేశారు. హనుమంతుని భక్తిని శక్తిని యుక్తిని అందరం గ్రహించ వలసిన అవసరం ఉందన్నారు. హనుమాన్ జీవితం ద్వారా వ్యక్తిత్వ వికాసం పొందవచ్చన్నారు. శ్రీపరాశర సంహితను ఉత్తర రామాయణాన్ని, తులసి రామాయణాన్ని, కంబ రామాయణాన్ని వాల్మీకి రామాయణాన్ని ఇతర రామ కథలను పరిశీలించి 83 అంశాలను హనుమద్ చరిత్రను ఒక చోట చేర్చి అందించడం రచయిత నైపుణ్యమన్నారు. కార్యక్రమంలో శతావధాని మద్దూరు రామమూర్తి, రచయిత గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డి, గుర్రప్ప, వెంకట రమణమూర్తి, లక్ష్మయ్య, వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.